వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైఎస్ఆర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టే.. వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం (రిటైర్డ్ ఐఆర్ఎస్) ఎన్నికల నిర్వహణ అధికారులకు సూచించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్‌లో కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా.. రాష్ట్రానికి ప్రత్యేక వ్యయ పరిశీలకులుగా నియమితులైన నీనా నిగం (రిటైర్డ్ ఐఆర్ఎస్).. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కే.ఎస్., -7లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 1, మే 2024 | 8 పేజీలు

ఆంధ్రలో రాజకీయ విలువల పతనానికి..

జగన్, చంద్రబాబు ఇద్దరూ కారణమే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అధికార వైకాపా, ప్రతిపక్ష తెలుగుదేశంలను ఆ పార్టీ అధినేతలు యుద్ధశిబిరాలుగా మార్చేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య మండిపడ్డారు. మంగళవారం జయరాజ్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన దళిత క్రైస్తవ సమావేశంలో ఇండియా కూటమిలో భాగంగా కడప ఎంపీ అభ్యర్థిని వైయస్ షర్మిల కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెంచుకోవడం వల్ల కొత్తతరం రాజకీయ ప్రక్రియకు దూరంగా జరిగారని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ లాగానే రాజకీయాలు కూడా కొన్ని కుటుంబాల ఆధిపత్యంలోకి వెళ్లి పోయాయని అన్నారు. గెలవడానికి ఒక నీతి నియమం అవసరం లేదు. ఎన్నిక ఒక జూదంగా మారినప్పుడు గెలుపు కోసం దేన్నయినా ఫణంగా పెట్టాలిసిందే! మహాభారత యుద్ధం లో పాండవులకు కౌరవులకు మధ్య జరిగిన జూదం లాంటిదే అన్నారు. భారత్ కూటమిలో భాగంగా ఎంపీ అభ్యర్థి ని వైయస్ షర్మిల కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్రను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం క్రైస్తవ సోదరులు మాట్లాడుతూ చట్టసభలలో క్రైస్తవుల స్వరం వినిపించాలంటే కడప పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ను గెలిపించాలి అంటూ స్థానిక క్రైస్తవ నాయకుల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ మోడీ హయాంలో ప్రస్తుతం దేశంలో క్రైస్తవులకు రక్షణ కొరబడిందని .చర్చిలపై దాడులు జరుగుతున్నా పాస్టర్ల పక్షాన పట్టించుకునే నాధుడు లేదని వాపోయారు.మత ప్రచారం పేరుతో పాస్టర్లపై అక్రమ కేసులు బనాయిస్తున్నప్పటికీ వారిని ఆదరించే వారు లేరని అన్నారు. ఈ పరిస్థితుల్లో క్రైస్తవుల కొరకు ఉన్నతమైన పార్లమెంట్ లో మన క్షేమం కొరకు గళం విప్పే ప్రజాప్రతినిధి కావాలని .ఆ సత్తా వైయస్ షర్మిలమ్మకే ఉందని అన్నారు.దైవ భక్తిపరుడును క్రీస్తు బాటలో నడిచిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిలమ్మ తండ్రికి తగ్గ కుమార్తెగా. ఆయన ఆశయాలను పుణికి పుచ్చుకుని.వైయస్సార్ మాదిరిగా ఆమె కూడా క్రైస్తవ లోకానికి ప్రియ పుత్రిక. షర్మిలను మన దేవుడే తన అంబులపొదిలో నుండి భారతదేశం, ఆంధ్ర ప్రదేశ్ లోని క్రైస్తవుల రక్షణ కొరకు ఇప్పుడు వదిలిన సంగతిని క్రైస్తవ ప్రపంచం తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్యా ఎస్ ప్రసాదరావు,ఏం విజయభాస్కర్, డి.వి.ప్రసాద్ రావు, డేవిడ్ రాజు, శుభాకర్,కృపాకుమార్, మోజెస్, మహేష్ ,స్వామి ధాస్, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత మేనిఫెస్టోతో వస్తున్న

చంద్రబాబును నమ్మొద్దు

- మీ ఇంటికి మంచి జరిగిందంటే మీ బిడ్డ జగన్‌ను ఆశీర్వదించండి
- ఎంపీగా మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించండి

కలికిరి సిద్ధం సభలో సీఎం జగన్ వెల్లడి

విశాలాంధ్ర- పీలేరు: 2019 సార్వత్రిక ఎన్నికలలో మీ బిడ్డ జగన్నను రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించి 151 సీట్లను గెలిపించి అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రిని చేశారు. ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం,హామీల ప్రకారం 99.99% హామీలను నెరవేర్చి మీ బిడ్డ, మీ బిడ్డ మీ ముందుకు వచ్చాడు.2014లో ఇదే కూటమి ముగ్గురు కలిసి రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు రాష్ట్ర ప్రజలను మోసం చేసి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు ఏవి కూడా అమలు చేయకుండా వారి స్వార్థం తో దోచుకోవడంతో 2019లో భారీ మెజార్టీతో తమ అభ్యర్థులను గెలిపించారని అలాగే మోసపూరితమైన మేనఫెస్ట్ తో మరి అదే కూటమి మీ బిడ్డ జగన్ మీదకు వస్తున్నారని -5లో

ఎన్నికలకు సర్వం సిద్ధం

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నమయ్య జిల్లా లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు సర్వం సిద్ధం అన్నారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి 18 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాయచోటి అసెంబ్లీ స్థానానికి 15 మంది , మదనపల్లి స్థానానికి 15, కోడూరు స్థానానికి 15, పీలేరు స్థానానికి 12, రాజంపేట స్థానానికి 12, తంబళ్లపల్లి స్థానానికి 11మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ స్థానానికి 15 మందికి పైగా 18 మంది పోటీ చేస్తుండటంతో 2 ఈవీఎంలతో పోలింగ్ ఉండనున్నట్లు చెప్పారు. జిల్లాలో 1609 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుందన్నారు. 85 శాతం పోలింగ్ జరిగేలా ఓటర్ల కు అన్నిరకాలుగా అవగాహన కల్పించాం. నియోజకవర్గానికి 1, పార్లమెంటు 2 మోడల్ పోలింగ్ -5లో

కమలాపురం గడ్డపై ఎర్రజెండా ఎగురవేస్తాం

సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర

విశాలాంధ్ర-వేంపల్లె: కమలాపురం గడ్డపై ఎర్రజెండా ఎగురవేస్తామని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గాలి చంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో వీరపునాయునిపల్లె మండల పరిధిలోని పాలగిరి, గొనుమాకులపల్లి, వీరపునాయనిపల్లి, సంగాలపల్లి, గంగిరెడ్డిపల్లి, ఉరుటూరు, కీర్తి పల్లి, పాయసంపల్లి తదితర గ్రామాలలో పీసీసీ మీడియ చైర్మన్ తులసిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం వ్యవసాయానికి ప్రధానమైందన్నారు. జగన్ అసమర్థ విధానాల వల్ల వ్యవసాయం మరుగునపడిపోయిందన్నారు. రైతుల పక్షాన నిలిచి పోరాడింది సీపీఐ మాత్రమేనన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కంకికొడవలి గుర్తుపై టు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తులసి రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కడప పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ,కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ మిత్ర పక్షం సిపిఐ జెండాలు ఎగరడం తథ్యమన్నారు. రైతులు, రైతు కార్మికులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు, మహిళలు, మందుబాబులు, సర్పంచులు, కాంట్రాక్టర్లు ఈ విధంగా సమాజంలో అన్ని వర్గాల వారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పట్ల, రాష్ట్రంలోని జగన్ -7లో

సకల జనుల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

ఎన్నికల ప్రచారంలో జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రం లోని సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని జడ్పీ చైర్మన్. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని ఎంజిపురం గ్రామపంచాయతీలో గల ఇసుకపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రచారం కోసం విచ్చేసిన జడ్పీ చైర్మన్ ఆకేపాటికి, వైఎస్ఆర్సిపి నాయకులకు స్థానిక గ్రామంలోని నాయ కులు కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ, పూలు జల్లుతూ, గజమాలలతో ఘనంగా స్వాగతం పలికా రు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి గడప గడపకు ఆకేపాటి వెళ్లి ఒకటి పార్లమెం ట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారికి,రెండు అసెంబ్లీ అభ్యర్థి అయినా నాకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేపించి అత్యధిక మెజార్టీ తో గెలిపిం చాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అన్న చెప్పారంటే .. చేస్తారంతే అనే కొండంత నమ్మకం ప్రజల్లో ఉందని తెలియజేశారు. సంక్షేమంతోనే రాష్ట్రంలోని మహిళల్లో ఆర్థిక పరిస్థి తులు మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మీకోసం మీ పిల్ల ల భవిష్యత్తు కోసం 130 సార్లు బటను నొక్కారని గుర్తు చేశారు. జగన్న కోసం మీరు ఎంపి అభ్యర్థికి ఒక సారి, ఎమ్మెల్యే అభ్యర్థి ఒకసారి వంతున రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆకేపాటి మురళి రెడ్డి, మున్సి పల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చొప్పా యల్ల రెడ్డి , పిసి యోగీశ్వర్ రెడ్డి, మదన గోపాల పురం, కే బోయినపల్లి ఎంపీటీసీ మధుబాబు, డి భాస్కర్ రాజు, టి వేణు గోపాల్ రెడ్డి ,బీ రామ మోహన్ నాయుడు, మాజీ ఎంపీటీసీలు బి శేఖర్ రాజు,రెడ్డయ్య, కౌన్సిలర్ పి పెంచలయ్య నాయుడు, స్థానిక నాయకులు భరత్ రెడ్డి ,నారాయణ రెడ్డి,రాజా మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, సుధాకర్ రెడ్డి ,సందీప్ రాజు, కొట్టం శ్రీను, పందెటి భాస్కర్ రాజు, కొండూరు రామరాజు, మిత్తికాయల రమణయ్య యాదవ్, గుర్రమ్మ యాదవ్, లాంగనూర్ సంజయ్, జోరోపల్లి భాస్కర్,పి. హరి,అంజి యాదవ్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి టీడీపీ కృషి

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీనవర్గాలను మైనార్టీలకు సేవలు అందించింది టిడిపి పార్టీ అని ఒకప్పుడు రాజకీయ నాయకులు వీరిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రం చూసేవారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి అన్నారు. మంగళవారం బద్వేలు పట్టణం లోని 29వ వార్డు కుమ్మరి కొట్టాలు తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ వచ్చిన తర్వాత బీసీలకు బలహీనవర్గాలకు మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత లభించింది అన్నారు.వైసిపి మోసపూరిత మాటలకు మరో మారు బోల్తా పడితే రాష్ట్రాన్ని చేజేతుల అంధకారంలోకి నెట్టిన వారం అవుతామని తెలి పారు. బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ కేవలం వైసిపి దౌర్జన్యాలు సమర్థవం తంగా అడ్డుకునేందుకు టిడిపి జనసేన బిజెపితో జట్టు కట్టాయని ఈ అంశానికి మతతత్వ రంగు పులిమి పబ్బం గడుపుకోవాలని వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడు తున్నారని నిజానికి బిజెపి పాలనలో మైనార్టీలకు ఎన్నో ప్రయోజనా లు చేకూరాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బిగ్‌బాస్) టిడిపి పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళ్రెడ్డి రూరల్ పట్టణ అధ్యక్షుడు టీఏస్ రవి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ జనసేన నాయకుడు బసవి రమేష్ , హరికృష్ణ బసవి శ్రీనివాసులు టిడిపి జనసేన బిజెపి నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర - మైలవరం : సీఎం జగన్ ను ఓడించడానికి ప్రజలు సిద్ధం గా వున్నారని రాష్ట్ర కూటమి నేతలు గోవర్ధన్ రెడ్డి, రమణ రెడ్డి, సూర్య పెద్దిరాజు యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని బోగాలకట్ట, బొగ్గులదాసరి పల్లె, ఎమ్. కంబాలా దిన్నె, నవాబుపేట గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక్క ఏడాది కూడా ఒక్క నోటిఫికేషన్ వదల లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మలమడుగు లో ఉక్కుపరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తామని జిల్లా ప్రజలను సీఎం మోసం చేశారని ఆరోపిం చారు. వైసీపీ నాయకులు ప్రజా ధనాన్ని దోచుకున్నారని ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు. కడప ఎంపీ టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి కి సైకిల్ గుర్తు కు, జమ్మలమడుగు ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి సైకిల్ గుర్తు కు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు.ఈ కార్యక్రమం లోమాజీ జడ్పీటీసీ అల్లే చిన్న చెన్నారెడ్డి, కొండయ్య యాదవ్, మల్లెల గురివి రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, మల్లెల రవీంద్ర రెడ్డి, పాపిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి,నిలికంఠ రెడ్డి, బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర- పులివెందుల: ఈ నెలలో జరుగ నున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థు లను గెలిపిం చా లని మున్సి పల్ మాజీ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ కోరారు. ఎన్నికల నేపథ్యంలో మంగళ వారం 23వ వార్డు పరిధిలోని అంకాలమ్మ పేట తదితర ప్రాంతాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్ని కల్లో పులివెందుల అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, అలాగే కడప లోకసభ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిం చారు. కార్యక్రమంలో 23వ వార్డు ఇన్‌చార్జి మురళీమోహన్ భార్య సుభద్ర, జెసిఎస్ కన్వీనరు చంద్రమౌళి, సంపత్, ఖాదర్ బాషా, గండి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు సోమ కళావతి, పసుపులేటి రవి, శంకర్, సుబ్బరత్నమ్మ, రమేష్, మహిళా జరల్ సెక్రెటరీ రాజేశ్వరి, నాగబాబు పాల్గొన్నారు.

ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాజంపేట కూటమి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కూటమి నాయకులు బిజెపి సీనియర్ నాయకులు విటి చంగల్ రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం చంగల్ రెడ్డి అధ్వర్యంలో వెంకటేశ్వరపురం, వినాయక నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి కూటమి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి చైతన్యం తీసుకొచ్చారు.ఊటుకూరు చలపతి, వాక్కర్ల సుబ్బారావు,బత్తల సుబ్రమణ్యం,పందేటి శంకర్ రాజు,ఎస్.శ్రీధర్,సి కృష్ణయ్య ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **AHMED BASHA SHAIK BEPARI, S/o Late Abdul Khader Shaik Bepari, R/o C-17-284 (NEW) 19/420 (OLD), S.F.S.Street, Kadapa YSR Kadapa District - 516001.**

Name of political party: **INDEPENDENT**

Name of Election: **GENERAL ELECTION TO THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency: **126 - KADAPA ASSEMBLY CONSTITUENCY**

I AHMED BASHA SHAIK BEPARI a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.116 of 2024 dated 20.04.2024	Investigation Pending	Sec.171 (H) Illegal payments in connection with an election, Sec.188 Disobedience to order duly promulgated by a public servant.
2.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa, YSRDistrict AP	Crime No.102 of 2024 dated 08.04.2024	Investigation Pending	Sec.188 Disobedience to order duly promulgated by a public servant. Sec.171 (E) Punishment for bribery.
3.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.45 of 2023 dated 12.02.2024	Investigation Pending	Sec.506 Punishment for criminal intimidation
4.	2nd Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.402 of 2022 dated 14.11.2022	Investigation Pending	Sec.323 Punishment for voluntarily causing hurt.Sec.324 voluntarily causing hurt by dangerous weapons or means.Sec.506 Punishment for criminal intimidation.Sec.34 Acts done by several persons in

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

House of people 126 Kadapa Assembly constituency

Sd/- AHMED BASHA SHAIK BEPARI

126 - KADAPA ASSEMBLY CONSTITUENCY

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక గౌస్ నగర్ లో 27వ డివిజన్ ఇంచార్జ్, కో-ఆప్షన్ ఎస్. జహీర్ ఆధ్వర్యంలో వై. యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ సభ్యులు వై. యస్. అవినాష్ రెడ్డి, శాసనసభ అభ్యర్థి ఎస్.బి. అంజాద్ బాషా గారి గెలుపు కొరకు ఇంటింటికి ప్రచారం సోమవారం గల్ఫ్ ఎన్ఆర్ఐలు నిర్వహించిన్నారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ కడప పార్లమెంట్ నియోజక మరి ముఖ్యంగా కడప నియోజక వర్గంలో ఉన్న ముస్లిం మత పెద్దలు, మత గురువులు, యువకులు, నా అక్క చెల్లెలు ఒక్కసారి ఆలోచన చేయండి చంద్రబాబు ఆడే రాజకీయ నాటకం లో మీరు పాత్రధారులు కావద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు విద్య, వైద్యం కుల, మత, రాజకీయం అందరికీ అందుబాటులో తెచ్చిన మహోన్నత వ్యక్తి వై. యస్. జగన్మోహన్ రెడ్డి, తన తండ్రి మహానేత దివంగత ముఖ్యమంత్రి వై. యస్. రాజశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులకు 4 శాతం రిజర్వేషన్ తీసుకొని వస్తే జగనన్న దాన్ని పొడిగిస్తూ రాజకీయంగా ముస్లిం సోదరులు ఎదగాలని మాజీ పార్లమెంట్ సభ్యులకు ఇచ్చే కార్పొరేషన్ పదవులు, మున్సిపాలిటీ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్ పదవులు ఇలా ఎన్నో పదవులు ఎంతో మంది పేద ముస్లిం సామాన్య కార్యకర్తలకు ఇచ్చిన ఘనత జగనన్నదన్నారు. ముస్లిం సోదరులు ఎలాంటి పొరపాటు చేయకుండా పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న పార్లమెం ట్ అభ్యర్థి వై. యస్. అవినాష్ రెడ్డి, శాసనసభ అభ్యర్థి ఎస్. బి. అంజాద్ బాషా గారి గుర్తు ఫ్యాన్ కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థన చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ జహీర్,ఎన్ఆర్ఐ లు షేక్ గయాజ్, షేక్ గఫార్, వైకాపా కువైట్ కో కన్వీనర్ హుస్సేన్, ఎన్ఆర్ఐ లు బాబు భై, రజాక్, తాజున్, ఖలీల్, రాజా సాబ్, అమీర్ బాషా, పాలోన్నారు.

ఇది ప్రజామేనిఫెస్టో.. టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలకు చాలా అనుకూలంగా ఉందని ఇది ప్రజామేనిఫెస్టో అని పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఆమె పట్టణ పరిధిలోని జెండామాను తదితర ప్రాంతాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టో అంశాలను ఆయా ప్రాంత ప్రజలకు వివరించారు. మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి భూపేష్‌రెడ్డిల సైకిల్ గుర్తుపై ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. అనంతరం లతారెడ్డి టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఇచ్చినమాట తప్పని ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు పేరు ఉందన్నారు. ఎన్డీయే కూటమి ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కావున టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు.

ప్రజలకు దగ్గరగా ఉండే నాయకుడు పుత్త కృష్ణచైతన్యరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పిలిస్తే పలికే నాయకుడు కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అని టిడిపి కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు . మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడు తూ .యువత కు మార్గ దర్శకంగా తన వ్యాపార సంస్థల్లో తన వంతు బాధ్యత గా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాజములో భాద్యతగా నడుస్తూ.. నడిపిస్తున్న.... పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ని ఎమ్మెల్యే గా చేసుకోవాలని టిడిపి కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి విద్యా వంతుడు. ప్రజలు ముఖ్యంగా యువత, మహిళా మ్ములు, రైతులు, కార్మికులు భాదలను అర్థం చేసుకునే వ్యక్తి, అన్నారు. పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆయనను మన అందరం ఎమ్మెల్యేగా గా చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షరీఫ్, ఖాదర్ సాహెబ్ పాల్గొన్నారు.

వైసీపీ ఓటమి ఖాయం

చైతన్య, భూపేష్ ధీమా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని అరాచక, అహంకార వైసీపీ ప్రభుత్వం ఓటమి చెందడం ఖాయమని కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. వీరపునాయునిపల్లె మండల పరిధిలోని అలిదెన, ఈర్లపల్లె గ్రామాలలో మంగళవారం వీరు కూటమి శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అసమర్థ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు సహకరించాలని వినతి చేశారు. ఆయా గ్రామాలలో వీరికి సాదర స్వాగతం లభించింది. కూటమి మేనిఫెస్టో ద్వారాచేకూరు ప్రయోజనాలను వివరించారు.

పెద్దదుద్యాలలో కూటమి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ముద్దనూరు మండల పరిధిలోని పెద్దదుద్యాల గ్రామంలో మంగళవారం కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి తనయుడు చదిపిరాళ్ల సుధీర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, విజయ్‌రెడ్డి శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆదినారాయణ రెడ్డిని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని వినతి చేశారు. అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడం ద్వారా రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు.

కావలెను

పీజీ విద్యార్హతతో ఫిజిక్స్, కెమిస్ట్రీ అధ్యాపకులు కావలెను.

సంప్రదించ వలసిన చిరునామా
శైలజ, ప్రిన్సిపాల్,
ఎంకెఆర్ జూనియర్ కళాశాల,సుండుపల్లి,
సెల్ నెం. 9440851936

బిఈడి -డిఈడి ఉపాధ్యాయులు కావలెను

ది ఆరిజన్ స్కూల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూ షన్స్‌లో ఫస్ట్ క్లాస్ నుండి టెన్త్ క్లాస్ వరకు హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజిక్స్, బయాల జీ, సోషల్ సబ్జెక్టులకు బీఈడీ, డిఈడి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు కావలెను. ఆసక్తిగలవారు 6వ తేది సోమ వారం, 7వ తేది మంగళవారం, జరుగు డెమోక్లాసులకు హాజరుకాగలరు.

సంప్రదించవలసిన చిరునామా
శివ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు
9849949624,
అజయ్ 6309751490

ఎం.ఆర్.పి.రేట్లపై కూడా నిఘా పెట్టాం

విశాలాంధ్ర - రాజంపేట: ప్రభుత్వ మద్యం దుకాణాల లో మద్యం అమ్మకాల ఎం.ఆర్.పి రేట్ల పై కూడా నిఘా ఉంచినట్లు అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రాజంపేట అసెంబ్లీ పరిధి లోని పుల్లంపేట , ఆరవ పల్లి మరియు నల్ల తిమ్మయ్య పల్లి గ్రామం లోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం రాజంపేట టౌన్ లో ఉన్న ఒక రెస్టారెంట్ మరియు బార్ ను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల తో ఆయన మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల ను షాపుల వద్దకు ముందు గా పంపి రేట్ల ప్రకారం ఖచ్చి తంగా మద్యం విక్రయిస్తున్నారా ! లేదా! అని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీ లలో ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ జయసిం హ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి, పోలీస్ సబ్ - ఇన్స్ పెక్టర్ గాయత్రీ, జి ఎస్ టి ఓ అధికారి హేమంత్ కుమార్ తో పాటు టీం సభ్యులు సుధాకర్, విజయ్ మరియు రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

కడపలోఉచిత వడుగులు కార్యక్రమం

విశాలాంధ్ర -కమలాపురం : కడప నగరంలోని నకాష్. మద్రస-ఏ-ముహమ్మదియా మసీద్ ఆవరణంలో కడప నగరంలో ఉచిత వడుగుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం మద్ రస సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల నాలుగవ తేదీన శనివారం ఉచిత ఒడుగుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పై విషయాలను చిన్నారుల తల్లిదండ్రులు గమనించగలరని వారు పేర్కొన్నారు. సంప్రదించాల్సిన చరవాణి నెంబర్9248 080786. 8125603964 గల నెంబర్లకు సంప్రదించి చిన్నారుల వివరాలను నమోదు చేయించుకోవాలని వారు తెలిపారు.

కాంగ్రెస్ పథకాలు అద్భుతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలు అద్భుతం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ పీర్ అన్నారు. మంగళవారం కడప నగరంలోని రవీంద్ర నగర్ పుర వీధులలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వై యస్ షర్మిల ఎమ్మెల్యే అభ్యర్థి టీ కే అఫ్జల్ ఖాన్ ను గెలిపించాలంటూ బొమ్మల ప్రచారం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ ప్రజలకు మేలు జరిగేలా, అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఇటువంటి గొప్ప పథకాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కడప ఎంపీ అభ్యర్థిని గా వైయస్ షర్మిలమ్మ, కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా అఫ్జల్ ఖాన్ కు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి మంచి పాలన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రత్యేకముగా సయ్యద్ గౌస్ పీర్ ఇష్టీ చేసి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **S. NISAR AHAMAD** S/o. **Haji Pyarejan, D.No. 12/5, Thyagaraja Street, Madanapalle - 517325**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **164-MADANAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **S. NISAR AHAMAD** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	1st Addl Junior Civil Judges Court, Madanapalle	**Case Number not allotted**	**Pending**	**FIR No. 46/2024 Nimmanapalle P.S., Annamayya District U Sec 188 IPC On 22-03-2024,** the accused has conducted meeting with the some other persons outside the mosque in violation of Election notification

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
		NOT APPLICABLE	

S. NISAR AHAMAD
S/o. **Haji Pyarejan,**
D.No. 12/5, Thyagaraja Street,
Madanapalle - 517325, ✆ 9885752124

ఆది, భూపేష్‌లను గెలిపించండి

ఎమ్మెల్యే అభ్యర్థి ఆది సతీమణి అరుణమ్మ

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ప్రజలు సైకో జగన్ ప్రభుత్వం లో విసిగి వేసారి పోయారని రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆది నారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని కలమల్ల, ఆర్టీపీపీ ప్రాంతాలలో అరుణమ్మ తోడుకోడళ్లు రమణమ్మ, సీతమ్మతో పాటు ఆది సోదరుడు గోపాల్‌రెడ్డితో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన కూటమి పార్టీల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రచార సమయంలో వీరికి అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది. ఆది, భూపేష్ విజయంతో నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు.

సీఎం సభకు తరలివెళ్లిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల నుండి భారీగా తరలివెళ్లిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మైదు కూరు సభకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మైదు కూరు సభకు భారీగా తరలివెళ్లారు. బ్రహ్మంగారి మఠం నుండి వైయస్ స్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ సభ్యులు రామగోవిం దారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల నుండి తరలివెళ్లారు. అందులో భాగంగానే వైకాపా పార్టీ మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, వైకాపా సీనియర్ నేత నాగేశ్వర్ రెడ్డి, మన్యం శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొండా వెంకట్రామిరెడ్డి, రామ గురివిరెడ్డి, పాలరామిరెడ్డి, ఉమాపతి భాస్కర్‌రెడ్డి, జోగయ్య, బండి సుబ్బరాజా, సిద్ధా రెడ్డి, నాగయ్య, రమణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి రామయ్య, ఎల్లటూరు బ్రదర్స్ సోమయ్య, ఆలీవర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వరదకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం సోములవారి పల్లె పంచాయతీలో ని ఈశ్వర్ రెడ్డి నగర్‌తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలను ఓటు వేసి గెలిపించాలంటూ నంద్యాల గోవర్ధన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్ రెడ్డిలు 18, 19, 20వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలుగు దేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధి నంద్యాల వరదరాజుల రెడ్డితోనే సాధ్యం అని, మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మెన్ బేపారి జాకీర్‌అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ జబీవుల్లా, కౌన్సిలర్ మహమ్మద్‌గౌస్, ఆరీఫ్, రాముడు, భాస్కర్, గంగాధర్, చలమయ్య, గౌస్, షామీర్, షరీఫ్, చంద్రశేఖర్, హనుమంత రెడ్డి, మోహన్, గోరె, రామచంద్రారెడ్డి, బాబు, బాషా తదితరులు పాల్గొన్నారు.

మే డే సందర్భంగా ఎన్నికల భారతం పుస్తకావిష్కరణ



విశాలాంధ్ర–కడప వైవీయూ : మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ఎన్నికల భారతం పుస్తక ఆవిష్కరణ చేస్తున్నట్టు కడప జిల్లా అభ్యుదయ రచయితల సంఘం(అరసం) జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు తెలిపారు. కడప నగరంలోని హోటల్ గ్రాండ్ ఇన్ లో సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమానికి కడప జిల్లా అరసం అధ్యక్షులు ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఇంటాక్ కడప జిల్లా కన్వీనర్ చిన్నపరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అరసం కడప జిల్లా ఉపాధ్యక్షులు డా. సిద్ధమూర్తి రాజగోపాల్ రెడ్డి, సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్, ఇంటాక్ సభ్యులు ఎస్. ఎం. డి. బాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు రాసిన కవితలతో పాటు జాతీయస్థాయిలో నిర్వహించిన కవితల పోటీలలో పాల్గొన్న వారి కవితలను కూడా ఇందులో పొందుపరిచినట్లు తెలిపారు. పాపినేని శివశంకర్, గంటేడ గౌరునాయుడు, దాట్ల దేవదానం రాజు, వేల్పుల నారాయణ, దర్భశయనం శ్రీనివాస రావు, పెరుగు రామకృష్ణ, ఎన్ ఈశ్వర రెడ్డి, సిరికి స్వామి నాయుడు, ఎంవి రామిరెడ్డి తదితర సీనియర్ కవులతో పాటు పోటీలలో పాల్గొని కవిత్వం రాసిన మెట్టు శ్రీనివాసరెడ్డి, పతివాడ నాస్తిక్, పొత్తూరి సీతారామరాజు, స్వర్ణ శైలజ, అవ్వారు శ్రీధర్ బాబు తదితరులు రాసిన కవితలు ఇందులో ఉన్నాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం లో ఓటరు బాధ్యత కీలకమని మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని, యువతరం కదిలి వచ్చి ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుతూ రాసిన అనేక కవితలు ఇందులో ఉన్నాయని తెలిపారు.

జోరుగా ఎన్‌డిఎ కూటమి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర– అట్లూరు : మండలంలోనికుంభగిరి గ్రామ పంచాయితీ, ఎస్‌వెంకటాపురం రంగంపల్లి కాలనీ లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆశీస్సులు మరియు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ క్రియాశీలనాయకులు అరవ శ్రీనువాసులు రెడ్డి గారి నాయకత్వంలో కూటమి బద్వేల్ నియోజక వర్గం అభ్యర్థి బొజ్జారోశన్నకు కమలం గుర్తుకు కడప పార్లమెంట్ అభ్యర్థి చదివిరాల భూపేష్ రెడ్డి కి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ జోరుగా ప్రచారాన్ని కువైట్ ఎన్నారై పాలకొండురాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్యతెలిపారు. రెండో రోజు కుంభ గిరి గ్రామ పంచాయతీలోని కోనేటిపల్లి, రంగంపల్లిలో రెండు గ్రామాల ఉపాధి కూలీలపని దినం సమయంలో అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి బుషిశేశవ పొత్తిపిరసింహులు ఆధ్వర్యంలో రెండు గ్రామాలు దగ్గర పని చేస్తున్న కూలీలను కలిసివాళ్ల సమస్యలను అడిగి తెలుసుకుని బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోజున గెలుపు కోసంకమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా అమ్మ అక్క చెల్లెమ్మలకు నమస్కరిస్తూ కూటమి అభ్యర్థి రోశన్న గారికి ఒక అవకాశం కల్పిస్తే మేము మీ కుటుంబాలకు అండగా ఉంటామని కువైట్ ఎన్నారై రాజ శేఖర్ రెడ్డి కూలీలకు భరోసా ఇచ్చారు. అనంతరం అధిక ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని కూలీలకు వడదెబ్బ నిరోధించుటకై ఉపాధి కూలీలకు మజ్జిగ బాటిల్లు అందజేస్తూ ప్రతి ఒక్కరూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు జెసిబి సుబ్బారెడ్డి, పాలకొండుతిరుపాల్ రెడ్డి, పాతట్లూరు ఈశ్వర్ రెడ్డి సాంబశివరెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న లోక్‌సభ అభ్యర్థి షర్మిలారెడ్డి కడప నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తాను గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. కడప నగరంలోని రవీంద్ర నగర్, నబీకోట, వైవి స్ట్రీట్, ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ ఇతర నేతలు పాల్గొన్నారు.

మండిపల్లి కుటుంబం విస్తృత ప్రచారం

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి పిఎన్ కాలనీ సంబేపల్లి గ్రామాలలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం మండిపల్లి కుటుంబీకులైన హరిత, శ్రీలత ,విద్య ,సౌమ్య రెడ్డిలు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శెట్టిపల్లి లోని డి సి వడ్డేపల్లి ఎగువ హరిజనవాడ దిగువ హరిజనవాడ పల్లెల్లోమాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి మల్లు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యం లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తమ తమ్ముడిని గెలిపించాలంటూ శ్రీలత విద్యలు ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందడాలంటే మండపల్లి కుటుంబంతోనే సాధ్యమ న్నారు. మా తండ్రి నాగిరెడ్డి పిన తండ్రి నారాయణరెడ్డి లు రాయచోటి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నిరుద్యో గులకు ఉద్యోగాలు రావాలన్న రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న అది చంద్ర బాబు తోనే సాధ్యమన్నారు. జూన్ 4వ తేదీతో వైసిపి అవినీతి అరాచక పాలనకు విముక్తి కలుగు తుం దన్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యే గా కొనసాగిన శ్రీకాంత్ రెడ్డి శాశ్వత అభివృద్ధి పథకం ఏది చేయలేదన్నా రు. జరికోన ద్వారా తాగునీరు సాగునీరు ఇస్తామని ప్రజల ను మోసం చేశారన్నారు. హంద్రీనీవా ద్వారా శ్రీనివాసపురం రిజర్వాయర్కు నీరు నింపేందుకుపది సంవ త్సరాలుగా కాలువ పనులు ఎందు కు చేయలేదని దుయ్యబట్టారు. దోచుకోవడం దాచుకోవడం పై ఉన్న శ్రద్ధ వైసిపి ప్రభుత్వానికి ప్రజలపై లేదన్నారు. పిఎన్ కాలనీ ,గొల్లపల్లి, బాటవారి పల్లి లో హరిత, సౌమ్య రెడ్డి లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు రాముడి గెలుపులో ప్రతి ఓటరు భాగస్వాములం అవుతామన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థిగా మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని టీడీపీ మండల ఇంచార్జ్ పుట్టా ఆనంద్‌యాదవ్ అన్న గెలుపుకొరకు ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంగళవారం మండల పరిధిలోని బసాపురం, సుగాలతాండ, ఎస్సీ కాలనీ, తెలుగుగంగ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థిగా రెండు సార్లు ఓటమి పాలయ్యామని మూడోసారిగా కూటమి అభ్యర్థిగా బలపరిచారని తన అన్నను గెలిపించాలని ఓటర్లను కోరారు. గతంలో తన సొంత నిధులతో కూడ గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని టీడీపీకి ఓటు వేస్తే గ్రామాల్లో అభివృద్ధితో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వీరి వెంట మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, సాంబశివారెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి, టీడీపీ యువ నాయకుడు సారె రామానాయుడు, లగసాని గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సుందరంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం షర్మిలారెడ్డి ఎంపీగా పోటీ చేస్తూ రాబోయే పదిరోజులు జిల్లా పార్టీ కార్యాలయంలో ఉండే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. జిల్లాలో పది రోజులు మకాం వేసి రోజువారీ కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో అధునాతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లాలో జరిగే ఎన్నికల్లో దుమ్ములిపే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని చూడముచ్చటగొలిపేలా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ గోడలు రంగులతో నింపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోపల పాత ఫర్నీచర్ మార్చేసి అధునాతన పద్ధతుల్లో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అలాగే కార్యాలయ గదులలో ఏసీలను అమర్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన కుర్చీలను, వాహన పార్కింగ్ కోసం ఆవరణలోని ఖాళీ స్థలాన్ని శుభ్రం చేసి లోపల, బయట కాంపౌండ్‌కు రంగులు వేసి పది రోజుల పాటు వైఎస్ షర్మిలరెడ్డి కార్యాలయంలోనే ఉండి ప్రచారాలు చేసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. షర్మిలమ్మ కూడా అదేవిధంగా విజయదుందుభి మోగించాలని ఆ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఏర్పాట్లను చూసి చర్చించుకోవడం విశేషం.

బిదినంచెర్లలో టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని బిదినంచెర్ల గ్రామంలో మంగళవారం టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఎపులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) సోదరుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి, ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ కుటమీ అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బిటెక్ రవి) కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిలనుగెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిదనంచెర్ల టీడీపీ నాయకుడు క్లస్టర్ ఇంచార్జి రామిరెడ్డి ప్రకాష్ రెడ్డి, సింహాద్రిపురం మండల టీడీపీ,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎగువ లింగాలలో అభిషేక్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- లింగాల: లింగాల పంచాయతీ పరిధిలోని ఎగువ లింగాల గ్రామంలో మండల వైఎస్ఆర్సీపీ ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డి మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ నెలలో జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ వైఎస్ఆర్సీపీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ కడప పార్లమెంటరీ సెక్రెటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం లో అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

కాపునాడు జిల్లా అధ్యక్షులుగా పంద్రా నాగేంద్ర

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: కడప జిల్లా గ్రేటర్ రాయలసీమ అధ్వర్యంలో జరిగిన మీటింగ్ లో పంద్రా నాగేంద్ర ను కాపునాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నియ మించారు. కాపునాడు సంక్షేమం కోసం చేసిన కృషి,చేస్తున్న సేవలను అభినందిస్తూ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు విపి నారాయణ స్వామి అధ్వర్యంలో పంద్రా నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి కట్టబెట్టిన జిల్లా అధ్యక్ష పదవికి న్యాయం చేస్తా నన్నారు. కాపునాడు కు అండగా నిలబడి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానన్నాడు. కాపునాడుసంక్షేమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తానన్నాడు. జిల్లా అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన సహకరించిన వారికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

రూ.10 లక్షలు విలువ చేసే నన్నారి పంట కాల్చివేత

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్: 10 లక్షలు విలువ చేసే నన్నారి పంటను ప్రత్యర్థులు కాల్చివేశారని చిట్టిబోయిన దుగ్గ య్య ఆరోపించారు. మండలంలోని తిమ్మారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలో జీవనోపాధి కోసం గత రెండు సంవత్సరముల క్రిందట నన్నారి పంటను వేసామన్నారు. మా గ్రామానికి సంబంధించిన చిట్టిబోయిన దుగ్గయ్య తండ్రి కోనయ్య వారి తమ్ముడు రామ లక్ష్మయ్య, మా పై కక్ష పెట్టుకుని కాల్చివేశారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

సాధ్యం కాని హామీలతో సూపర్ సిక్స్ అంటున్నా బాబు

సంవత్సరం లోపు రాజోలి ఆనకట్ట నిర్మిస్తా: సీఎం జగన్

విశాలాంధ్ర- మైదుకూరు : ఎన్డీఏ కూటమిపై మైదుకూరు ఎన్నికల సభలో సీఎం జగన్ మండి పడ్డారు. మండుటెండలో తన కోసం వచ్చి బాసటగా నిలబడ్డ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తండ్రి సమానుడైన ఎమ్మెల్యే రఘురాం రెడ్డికి తన తమ్ముడు అవినాష్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. చంద్రబాబు మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసి ప్రజలకు ఒక స్కీమైనా కరెక్ట్‌గా అందించారా అన్నారు. చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలో సాధ్యం కానీ హామీల్లో మోడీ ఫోటో పెట్టేందుకు సైతం బిజెపి అంగీకరించలేదని ఎద్దేవా చేశారు. దీన్నిబట్టి చంద్రబాబు ఏ స్థాయిలో బరితెగిం చాడో ప్రజలు గమనించాలన్నారు. జగన్ చంద్రబాబు ను ప్రశ్నలు అడిగినందుకు తన సొంత మీడియా ఛానళ్లకు దత్తపుత్రుడికి కోపం వస్తుందన్నారు. చంద్రబాబుకు మరోపక్క చంద్రన్న కాంగ్రెస్ కూడా ఉందన్నారు. జగన్ ఎం దుకు చంపకూడదని అడుగుతా డు ఈ చంద్రబాబు అన్నారు. జగన్ను పాతేస్తానని కూడా ఆయన సంబోధిస్తున్నా రన్నారు. చేతకాని వారికే ఇటువంటి కోపాలు వస్తాయి అన్నారు ఓ చంద్రబాబు నువ్వు ప్రజలకు చేసిన మంచి ఏమిటో అని అడిగితే నీ వద్ద సమాధానం లేదన్నారు. చంద్రబాబు కొత్త మేనిఫెస్టోకు విశ్వసనీయత లేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశాడా అని ప్రశ్నించారు డ్వాక్రా రుణాలు రద్దు చేస్తానని ఒక్క రూపాయి అయినా రద్దు చేశాడని ప్రశ్నించారు.రాజోలు ఆనకట్టకు శంకుస్థాపన చేసినప్పటికీ కరోనాతో నిర్మించలేకపోయామని కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు మన ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపు రాజోలు ఆనకట్ట నిర్మిస్తానని హామీ ఇచ్చారు.మైదుకూరు నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు సభలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు తెలుగు దేశం పార్టీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి రెడ్డిని అఖండ మెజార్టీ గెలిపించాలని కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ అమీర్ బాబు అన్నారు మంగళవారం కడప నగరంలోని 5 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటింటికి తిరుగుతూ మరియు నారా చంద్రబాబు నాయుడు ని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని చెప్పి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగినదనరు. ఈ కార్యక్రమం లో కడప నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు సంక్షేమాలు అందుతాయి అన్నారు. ఆయన ముఖ్య మంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ ఇంచార్జ్ కొమ్మలపాటి సురేష్ , తెలుగుదేశం పార్టీ చిన్న చౌక్ ఇంచార్జ్ మరియు మాజీ కార్పొరేటర్ అందురి రాజగోపాల్ రెడ్డి ,కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల శివ రాం , 5 వ డివిజన్ సీని యర్ నాయకు లు బండి జయ శేఖర్, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయ వాది లింగాల శివ శంకర్ రెడ్డి , 6 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇప్పర్ల నాగేంద్ర నాయుడు ,ఎస్సీ సెల్ నగర్ అధ్యక్షులు ఇల్లూరు ఓబులేష్ , కొమ్మలపాటి చక్రి , మాజీ కార్పొరేటర్ చిన్న బాబు,రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, 39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్,శిలాస్, తెలుగు యువత ఉపాధ్యక్షులు బండి సంపత్ కుమార్, అబ్బు, శివ మునిరాజు, పరిటాల చంటి, మెంట్ల రఘు, సత్తి వేల నాయుడు, లోకేష్, నరేంద్ర, నూర్ భాషా, సుబ్బయ్య, సుబ్బా రావు, ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు భరత్, చార్లెస్, పెసల రాజా, లోకేష్, సంజయ్, సుబ్బ రాయుడు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకు రాలు... అంజనమ్మ, సుభద్రమ్మ, లక్ష్మీదేవి, రాజమ్మ, మరియమ్మ, ఎల్లమ్మ, సరస్వతి, ప్రత్యూష, ప్రసన్న, వెంకట లచ్చుమ్మ, లచ్చుమ్మ,తదితరులు పాల్గొన్నారు.

...చంద్రబాబును నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి) ఇలాంటి మోసపూరిత మైనటువంటి మేనిఫెస్టోను మీరు నమ్ముతారా అంటూ పీలేరు నియోజకవర్గం లోని కలికిరి సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా కలికిరి సిద్ధం సభలో అశేషా జన సముద్రం మధ్యలో సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 58 నెలలో నవరత్నాలతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలుపరిచామని తెలిపారు. తమ ప్రభుత్వములో ప్రతి ఇంటికి మంచి జరిగిందని అందుకే నిర్భయంగా ధైర్యంగా ఓట్లు అడగడానికి మీ ముందుకు వచ్చానని సీఎం పేర్కొన్నారు. హామీలన్నీ 99.99 శాతం అమలుపరిచినందువల్లే ఈనాడు తమ అభ్యర్థులు మీ ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని వారిని ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.తాము ఇచ్చిన మేనిఫెస్టో లో ఏ పథకం కూడా నిలపకుండా అందించే బాధ్యత తాము తీసుకుంటున్నామని తెలిపారు.తోడేళ్లు అందరూ కలిసి తనను ఒంటరివాడైన తనపై వస్తున్నారని తనకు ఒంటరితనం అంటే ఏమిటో తెలియదని తమకు ప్రజలే తోడుగా ఉన్నారని జరగనున్న ఎన్నికలలో 175 కు 175 సీట్లు సాధిస్తామని ఆయన జోష్యం పలికారు. ప్రజలు తమ వెంటే ఉన్నారని ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తాము తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఆదరించి రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని,పీలేరు శాసనసభ్యులుగా పోటీ చేస్తున్న చింతల రామచంద్రారెడ్డిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి కోరారు. కుటిల రాజకీయాలు చేయడంలో విపక్షాలు ఒకటయ్యాయని అలాంటి రాజకీయాలను ప్రజలు నమ్మకూడదని తాము చెప్పింది కచ్చితంగా అమలుపరచి చేస్తామని ఆయన ఉద్ఘాటించారు. చంద్రబాబు పెట్టినటువంటి మోసపూరిత సాధ్యం కానీ మేనిఫెస్టో పేజీలు పేజీలు చదవడమే తప్ప అవి అమలుపరిచే విధానం జరగదని మరో మారు ప్రజలు కూడా మోసపోకూడదని సీఎం జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన వైసిపి శ్రేణులు నాయకులు నేతలు ఎంపిటిసిలు జడ్పిటిసిలు సర్పంచులు వార్డు సభ్యులు వైసీపీ శ్రేణులు పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు చింతల అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామచంద్రయాదవ్‌పై దాడి అప్రజాస్వామికం

విశాలాంధ్ర- పులివెందుల: చిత్తూరూ జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిల లో భార త చైతన్య యువజనపార్టీ అధినేత రామ చంద్రయాదవ్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని పులివెం దుల అసెంబ్లీ ఆ పార్టీ అభ్యర్థిని సూర్య నిర్మలయాదవ్ పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రా మం ఎర్రతివారిల్లి గ్రామంలో వందలాది మంది వైసీపీ అనుచర గుండాలు విచక్ష ణారహితంగా దాడిచేయడం క్షమించరాని నేరమన్నారు. ఎన్నికలలో ఓటమి భయం పట్టుకోవడంతోనే పెద్దిరెడ్డి వర్గీయులు ఈ విధమైన దాడులకు తెగబడటం సిగ్గుచేట న్నారు. ఎన్నికల ప్రచారం చేసుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రచారం కూడా చేసుకోనివ్వకుడా దాడులకు పాల్పడటం చట్టవ్యతిరేకమన్నారు. దాడులతో పాటు వాహనాలను తగులబెట్టి విధ్వంసం సృష్టించిన అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బిజెపితోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని వరకుంట పంచాయతీలోని కలవాండ్లపల్లె, ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీ, అట్లూరు క్రాస్ రోడ్‌లలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న కు కమలం గుర్తుపై కడప పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ బిజెపి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అట్లూరు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరికుంట సర్పంచ్ రమణ, ఎస్సీ మోర్చా నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, మండల కార్యకర్త తిరుపాల్, వంశీ, నారాయణరెడ్డి, కృష్ణయ్య, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

... సర్వంసిద్ధం

(మొదటి పేజీ తరువాయి) కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ ఉండనుందన్నారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా. పటిష్ట భద్రత ఉంచామన్నారు. మే 2 నుంచి ఓటర్ స్లిప్పుల పంపిణీ చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా సర్వం సన్నద్ధం చేశామన్నారు. అభ్యర్థులు కానీ, వారి అనుచర వర్గాలు కానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన ఉపేక్షించం అన్నారు.

బీసీవై పార్టీ ప్రచార వాహనాలను ధ్వంసం చేసిన కేసులో ఏడుగురి అరెస్ట్

విశాలాంధ్ర- పీలేరు : సోమవారం 6:30 నుండి 7:15 మధ్య పీలేరు-మదనపల్లి జాతీయ రహదారిపై స్థానిక మండలం, వేపులబైలు పంచాయితీ, జంగంపల్లి సమీపంలో జరిగిన బి.సి.వై పార్టీ ప్రచార రథాల ధ్వంసం చేసిన ఘటనలో ఏడు మందిని అరెస్ట్ చేసినట్లు రాయచోటి డిఎస్పి సయ్యద్ మహబూబ్ బాషా తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పై ఘటనలు రెండు వాహనాలు ధ్వంసం, రెండు వాహనాలు దహనం అయినట్లు తెలిపారు. మండల అభివృద్ధి అధికారి మరియు ఎం.సీ.సీ టీం లీడర్ ఉపేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రాథమిక సమాచారం మేరకు ఏడుగురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారిని విచారించగా వారందరూ వైసిపి సానుభూతిపరులని డీఎస్పీ మహబూబ్ బాషా తెలిపారు. ఈ దాడులలో మరి కొంతమంది ఉన్నట్లు భావించి వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు.అరెస్ట్ అయినా వారి వివరాలు సురేష్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, దీపు, కరీం,మధు, సాయి, వెంకటరమణలను తమ అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

అసురుల రాజ్యం అంతానికి 13 రోజులు మాత్రమే మిగిలాయి - నల్లారి

కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
ఉమ్మడి చిత్తూరు జిల్లాలో12సీట్లు కైవసం చేసుకొంటాం.
దొడ్డిపల్లిలో నల్లారి కు అడుగడుగునా జన నీరాజనాలు

విశాలాంధ్ర- పీలేరు:అసురుల రాజ్యం అంతం అవ్వడానికి 13 రోజులే మిగిలాయని కులం, మతం,ప్రాంతం చూడ కుండా కూటమి అభ్యర్థులను గెలిపించు కొని అభివృద్ధిని చేసుకోవడానికి అవకాశం వచ్చిందని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ, బిజెపి, జనసేన కూటమి పార్టీల ఎమ్మెల్లే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ లోని కొత్తపేట,ఎగువ పల్లి, కొండ్రెడ్డిగారిపల్లి, పెద్దిరెడ్డి గారిపల్లి, నాయుని వారిపల్లి పలు గ్రామాల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఆయనకు ప్రజలు, మహిళలు అడుగడుగునా జనం నీరాజనం పలికారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొలువులు నింపక,ఐటి కంపెనీలు నిలువక, పరిశ్రమలు రాక, యువతీయువకులకు ఉపాధి లేక ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో నిరుద్యోగులు ఆంధ్రప్రదేశ్ లోనే ప్రధమస్థానంలో నిలిచారని ఆవేదన వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ పథకాలకు మంచి స్పందన లభిస్తుందని,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూటమి అభ్యర్థులు 12ఎమ్మెల్లే సీట్లు కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు.వైసీపీ నాయకులు చేస్తున్న ఆగడాలతో ప్రజలు అసంతృప్తి గా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో పెను మార్పుతో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో నారె సతీష్ రెడ్డి,కోడి రామకృష్ణా రెడ్డి,నగరిమడుగు సుభాష్,కిషోర్ నాయుడు,సయ్యద్ బాష, సుబ్బయ్య,పాల రెడ్డెప్ప,చంద్రశేఖర్ నాయుడు,కొత్తపేట నాగరాజ,మెస్త్రీ నాగరాజ, జగడం శ్రీనాధ రెడ్డి, రోజా పూలు చంద్ర,చంగల్ రాయులు, శివ ప్రసాద్, బాల, సుదీర్, రామ కృష్ణ, నాగార్జున, ఆనంద స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిల్లు స్వాధీనం -ఇరువురి అరెస్ట్

విశాలాంధ్ర- పీలేరు: మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకొని ఇద్దరి అరెస్ట్ నట్లు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని పీలేరు మండలం లో. పీలేరు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో వారు కలకడ మండలంలో రెండు లిక్కర్ కేసులు నమోదు చేశామని తెలిపారు..కలకడ మండలం ముదియంవారిపల్లికి చెందిన పి.సైఫుల్లా ఇతని వద్ద నుండి 40 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే కలకడ మండలము కడియాల చెరువు గ్రామమనికి చెందిన సుధాకర, ఇతని వద్ద నుండి 30 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్లో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ దాడుల యందు లక్ష్మీ నరసయ్య, సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది యోగానంద గిరిబాబు, సుధాకర, సురేష్, రమేష్ జయ భాను, గంగా మహేశ్వరి పాల్గొన్నారు పాల్గొన్నారు.

మదనపల్లి అభివృద్ధి కోసం..కిరణ్ జహాలను గెలిపించండి

మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నాయకులు పనబాక లక్ష్మీ

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి టీడీపీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాషను గెలిపించాలని మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నాయకులు అనబాక లక్ష్మీ అన్నారు. మంగళవారం మదనపల్లి టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఆమె మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గానికి క్యాంపియన్ స్టార్‌గా రావడం జరిగిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరు తో గెలిచిజగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ప్రజలను కష్టాలు పాలు చేశారన్నారు. దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మన ముందు నిలిచిందన్నారు. రైతులకు యువకులకు మహిళలకు ఎస్సీ ఎస్టీలకు మైనార్టీ సోదరులకు ఎవరికి జగన్ పనుల రక్షణ లేదన్నారు. అన్ని విధాల రాష్ట్రాన్ని కాపాడే ఏకైక వ్యక్తి చంద్రబాబు అయినా అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు తల్లి వందనం కింద 17000 ఆడబిడ్డ నిధి ప్రతి మహిళకు 1500 మూడు ఉచిత సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నీ పేరు చెప్పండి ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామన్నారు. రైతుకు గిట్టుబాటు ధర కోసం ప్రోత్సాహంగా 20 రూపాయలు పెట్టుబడి అందిస్తామన్నారు. పేద మహిళ పెళ్లి కోసం లక్ష రూపాయలు వృద్ధాప్య పెన్షన్లు 4000 వికలాంగ పింఛన్లు 6000 అందిస్తామన్నారు. చంద్రన్న బీమా కింద ప్రమాదంలో మృతి చెందిన వారికి పది లక్షల రూపాయలు అందిస్తామన్నారు. ప్రజలందరికీ ఉచితంగా విసుక అందజేస్తామన్నారు.మదనపల్లి ని మరింత అభివృద్ధి చేసే బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి మదనపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి షాజహాన్ భాషకు ఓట్లు గెలిపిస్తే రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే పార్టీ షాజహాన్ భాష మాట్లాడుతూ వైయస్సార్ మేనిఫెస్టో అంటే మంచి వ్యాపారం అన్నారు. ఇసుక మైనింగ్ లిక్కర్ ద్వారా లక్ష కోట్లు సంపాదించారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుడు గూగుల్ లోకి ఎంత జగన్ది అన్నారు. గతంలో హౌసింగ్ కి రెండు సెంట్లు ఇస్తే జగనన్న ప్రభుత్వం ఒకటన్నరసెంట్ ఇంచి సెంట్లు ఇల్లు కట్టుకోమనడం అన్యాయమన్నారు. మంత్రి ఎంపీ గారు జిల్లా ఇవ్వకుండా మదన పల్లి అన్యాయం చేశారని అన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రోడ్లు తాగునీరుమురికి పారిశుధ్యం అన్ని చక్కదిరితే నేడు అద్వాన స్థితికి చేరినాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నా దాంట్లో విద్యాసాగర్ జనసేన పార్టీ నాయకురాలు దారం అనిత స్వామి, పాల్గొన్నారు.

మిట్స్ అనగా సింపోజియం

హైదరాబాద్ సైంటిస్ట్ రామ్‌సింగ్

విశాలాంధ్ర-మదనపల్లి :అంగళ్ళు సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ఎక్లిటిక 2024 ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామ్ సింగ్ , సైంటిస్ట్- హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈయన మాట్లాడుతూ దేశంలో పేరు గాంచిన కేంద్ర ప్రభుత్వ సంస్థ డి ఆర్ డి ఓ లో గల ఉద్యోగ అవకాశాలు ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు మెరుగుగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సాఫ్ట్వేర్ వైపు చూడ కుండ కమ్యూనికేషన్ రంగంలో రాణించాలని అన్నారు. ముక్యంగా ప్రభుత్వ రంగ సంస్థలు అయిన ఇస్రో, హెచ్ ఏ ఎల్ వంటి సంస్థల లలో మెరుగైన పరిశోధన జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం జరిగేటటువంటి పరిశోధనల గురుంచి ప్రతిఒక్క ఇంజినీరింగ్ విద్యార్థి కూడా తెలుసుకోవాలని ఆయన అన్నారు. అంతే కాకుండా ప్రతి సంవత్సరం ఇస్రో మరియు డి ఆర్ డి ఓ ల లో స్టూడెంట్స్‌కి కల్పిస్తున్నటువంటి ఇంటర్న్షిప్‌ల గురుంచి విద్యార్థులకు వివరిస్తూ ఈ సదవకాశాలు ఉపయోగించుకోవాలని, ఇటువంటి సంస్థ సర్టిఫికెట్స్ ఉద్యోగ అవకాశాలకు తోడ్పడతాయని ఆయన అన్నారు. ఇలాంటి సంస్థలో ఒక్క ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విద్యార్థులకే కాకుండా కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ విభాగాలకు సంబంధిచిన విద్యార్థులకు కూడా అవకాశాలు చాలా ఉన్నాయని, అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం కు దేశ నలుమూలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ ఈవెంట్ లో మరియు ఇతర పోటీలలో పాల్గొనడానికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమం ని నిర్వహించడానికి ప్రోత్సహించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కృతతలు తెలియజేసారు. కార్యక్రమం లో విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, కన్వీనర్స్ ధృబ జ్యోతి బోరా, దేవశిష్ , నాగ శ్వేతా మరియు విద్యార్థులు , అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా పదవీ విరమణ చేయడం అభినందనీయం

మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ప్రసాద రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి :పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రెడ్డప్ప ఘనంగా సన్మానించి సుమారు 40 సంవత్సరాలు పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని డీఎస్పీ పేర్కొన్నారు.మదనపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యువరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీఎస్పీ గారు ముఖ్య అతిథిగా హాజరై సిబ్బంది ఎప్పుడూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి సీనియర్లను గౌరవించి వారి అనుభవాలను విధి నిర్వహణలో వినియోగించుకున్నప్పుడు విధి నిర్వహణ సులభతరం అవుతుందని డీఎస్పీ వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యువరాజు ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రెడ్డప్ప సేవలను అభినందించారు ఈ సమావేశంలో టూ టౌన్ ఎస్సై వెంకటసుబ్బయ్య ఏఎస్ఐలు ఇమామ్ సాహెబ్ వైవి రమణ చంద్రయ్య భాష సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి :మల్లెల పవన్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి :ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి మంగళవారం మదన పల్లి పట్టణంలో నీరుగట్టువారిపల్లిలో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మల్లెలపవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నాకు ఒక్క అవకాశం ఇవ్వండి మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. దశాబ్ద కాలంగా మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని,కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం మదనపల్లి నియోజకవర్గ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని,మన నియోజకవర్గం పైన బయట వ్యక్తుల పెత్తనం ఉండడం వల్లనే మదనపల్లి అభివృద్ధి చెందలేదని,అందులో భాగంగానే మదనపల్లి జిల్లా రాకపోవడం,రైల్వే లైన్ రాకపోవడం, బిటి కళాశాల యూనివర్సిటీ కాకపోవడానికి కూడా కారణం అన్నారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తిచేసిఉంటే చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ మరవ పనులు పూర్తి చేసి ఉంటే మదనపల్లి ప్రజలకు ఈ కరువులో తాగునీరు అందేవని, వ్యవసాయానికి సాగునీరు కూడా అందేవని అన్నారు. బయట వ్యక్తుల పెత్తనం వల్ల మదనపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కనుమరుగవుతుందని, నియోజకవర్గ ప్రజానీకం గుర్తించి,నాకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవ్గ కార్యదర్శి కె మురళి,రెడ్డి, సలీం, అజ్గార్, బావజన్,పుల్లయ్య,ఎం డి రఫీ తదితరులు పాల్గొన్నారు.

.. ఎర్రజెండా ఎగురవేస్తాం

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. టిడిపి ఓటు వేసిన, జగన్‌కు ఓటేసిన బిజెపికి వేసినట్లే అని తులసి రెడ్డి స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తుందని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళ పేరుమీద బ్యాంక్ అకౌంట్లో ఏడాదికి లక్ష రూపాయలు (8333ఐ12) చొప్పున ఐదు సంవత్సరాలు వేయడం జరుగుతుందన్నారు.ఈ నెలలో జరిగే ఎన్నికలలో అమూల్యమైన ఓటును మొదటి ఓటును హస్తం గుర్తు పైన పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల రెడ్డి గారికి ఎంపీ అభ్యర్థికి, రెండవ ఓటును కంకి కొడవలి గుర్తుపై పోటీ చేస్తున్న గాలి చంద్ర గారికి వేసి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని తులసి రెడ్డి అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, ఏపీ సి సి ఎన్నికల పరిశీలకుడు చిలక విజయ్ కుమార్, సింగం రామకృష్ణా రెడ్డి, ఎన్ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలాదేవి, జాదవ్ అశోక్ రావు, యశ్వంత్, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వినయ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

.. దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి) సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా, జెసి గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్ లు హాజరయ్యారు. సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు.. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత కోసం జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగంకు వివరించారు. జిల్లాలోని 7 నియోజక వర్గాలు, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలతో కలిపి మొత్తం 2035 పోలింగ్ కేంద్రాలతో పాటు.. 22 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 16 విభలగాలకు సంబందించి నోడల్ అధికారులు, 7 నియోజక వర్గాలకు రిటర్నింగ్ అధికారుల పర్యేక్షణలో అన్ని ఏర్పాట్లు సజావుగా జరుగుతున్నాయన్నారు. రెండు విడతల్లో పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని.. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఎంసిసి, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఈవీఎం ల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ ల నిర్వహణ, ఎంసిఎంసి తదితర అంశాలకు నోడల్ ఆఫీసర్లను కేటాయించామని వారికి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మరియు విడుదల చేసిన డబ్బు, మద్యం తదితర అంశాలపై ఆమెకు వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ.... భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎన్నికలలో పోటీ చేయబోయే ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన అవకాశాలు ఉండాలని అటువంటి సమాన అవకాశాలను కలిగించడంలో ఎన్నికల సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్ టి తదితర బృందాల నిఘా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు బాగున్నాయని వీటిని ఇలాగే కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కడప జిల్లాలో జరిగే ఎన్నికలకు విశేషమైన ప్రాముఖ్యం ఉందన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టే.. వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండించర్ కమిటీ సభ్యులు ఆనంద్ నాయక్, నాగరాజ రావు, వెంకటేశ్వర్లు, 16 విభాగాలకు చెందిన నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు నిజమైన వారసులం మేమే: డాక్టర్ సునీతారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్‌కు నిజమైన వారసులం మేమే.. జగన్ వైఎస్సార్ వారసుడు కానేకాదు.. ఎన్డీయే కూటమికి తాము వ్యతిరేకం.. న్యాయం కోసమే ఈ పోరాటం.. పులివెందుల, కడప జిల్లాలో ప్రజాస్వామ్యం ఎక్కడ అంటూ మాజీ మంత్రి వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి ప్రశ్నించారు. పులివెందులలోని ఆమె స్వగృహంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ జగన్ నోటికొచ్చేవన్నీ శుద్ధ అపద్దాలేనని ఒక్కటి కూడా నిజం ఉండదన్నారు. వివేకానంద రెడ్డి 2019 మార్చి 15న హత్య గురయ్యారని, ఈ విషయాన్ని సాక్షి ఛానల్ లో వివేక గుండెపోటుతో మృతి చెందాడని స్క్రోలింగ్ పెట్టారన్నారు. అదే సమయంలో హైదరాబాదులోని లోటస్ పాండ్‌లో అప్పటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు,, అజయ్ కల్లం తదితరులతో 2019 మార్చి 15 తెల్లవారుజామున సమావేశాన్ని నిర్వహిస్తుండగా ఐదున్నర గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి జగన్ దగ్గరికి వచ్చి సార్ భారతమ్మ పిలుస్తుందని చెప్పడంతో జగన్ రెడ్డి ఇంటిలోకి వెళ్ళగానే మీ చిన్నాన్న గుండెపోటుతో చనిపోయాడని వైఎస్ భారతి జగన్‌ను తెలియజేసిందని, వెంటనే జగన్ రెడ్డి ఆ సమావేశాన్ని రద్దు చేశాడన్నారు. అప్పటి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి 6 గంటల 26 నిమిషాలకు వివేక నివాసానికి చేరుకున్నారన్నారు అప్పటికే వివేక ఇంటి వద్ద 50 నుంచి 100 మంది దాకా ప్రజలు ఉన్నారన్నారు ఇంటిలోకి ఎవరిని అనుమతించకుండా రక్తం మరకలు అవినాష్ రెడ్డి, దేవి రెడ్డి శివ శంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో తుడిసి వేశారన్నారు నవీన్ అనే వ్యక్తి 650 నిమిషాలకు వైయస్ భారతికి ఫోన్ చేశారని అలాగే ఓయ్ నీకు ఇష్టం మోహన్ రెడ్డి, వివేక హత్య లో పాల్గొన్న నిందితులకు ఫోన్ చేయడంతో పాటు, అవినాష్ నివాసంలో సమావేశాన్ని నిర్వహించారన్నా రు. ఈ సందర్భంగా

అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మా చిన్నాన్న వివేకా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అప్పటి మంత్రి ఆదినారాయణ రెడ్డి, పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవిలే హత్య చేశారని ఆరోపించారు అన్నారు. కానీ ఈ హత్యకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మూడు సిట్‌లను ఏర్పాటు చేసిందన్నారు ఈ హత్య విషయంలో అప్పటి సీఐ శంకరయ్యను రాష్ట్ర ప్రభు త్వం సస్పెన్స్ చేయడం, వైకాపా అధికారం రాగానే ఆయనకు పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు ఈ హత్యలో ముద్దాయిగా ఉన్న కసుమూరు శ్రీనివాస్ రెడ్డి అనుమానాస్పస్థితిలో మృతి చెందడం, అంతేకాక ఆయన రాసిన రెండు సూసైడ్ మూటలలో పలు విధాలు హ్యాండ్ రైటింగ్‌లో తేడాలు ఉన్నాయని, ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించాయని సునీత రెడ్డి తెలిపారు. కానీ ఇప్పటివరకు శ్రీనివాస్ రెడ్డి మృతి పై పోలీసులు ఎలాంటి స్థితి కనపరచకపోవడంలో ఆంతర్యమేమిటో సీఎంఏ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు..2021 నవంబర్ 18న దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డిని హైదరాబాదులోని ఒక లాడ్జిలో సిబిఐ అరెస్ట్ చేసిందన్నారు. వివేకానంద రెడ్డిని తెలుగుదేశం పార్టీ చంపి ఉంటే ముఖ్యమంత్రిగా నువ్వు ఎందుకు వారిపైన కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. శంకర్ రెడ్డి అరెస్ట్ తర్వాత వివేక హత్య కేసులో నిందితునిగా సి.బి.ఐ వైయస్ అవినాష్ రెడ్డిని చార్జ్ సీటులో పొందుపరచడం, ఆ తర్వాత వైయస్ అవినాష్‌ను అరెస్ట్ చేయడానికి సిబిఐ బృందం కర్నూలు వెళ్లగా అక్కడ అవినాష్ ను సిపిఐ అరెస్ట్ చేయకుండా ఏపీ పోలీసులు, వైకాపా నాయకులు కార్యకర్తలు అడ్డగించారన్నారు. సునీల్ యాదవ్ నాకు ఎవరో తెలియదు నాకు ఎలాంటి పరిచయాలు లేవని ముఖ్యమంత్రి చెప్పారని, కానీ సునీల్ యాదవ్ కుటుం బ సభ్యులతో కలిసి ఫోటోలు దిగిన ఫోటోలు ఆమె విలేకరుల సమావేశంలో చూపించారు. భరత్ యాదవ్ అనే వ్యక్తికి ఎలా లైసెన్స్ రివాల్వర్ ఇచ్చారు పోలీసు లు సమాధానం చెప్పాలని సునితారెడ్డి డిమాండ్ చేశారు. వివేకానంద ని హత్య చేసింది కుమార్తె అల్లుడే అని కల్లూరు గంగాధర్ రెడ్డి, గజ్జల ఉదయ్ కుమారుడిలు సిబిఐకి లెటర్లు రాశారని, మేము చంపి ఉంటే మాపై ఎందుకు కేసు నమోదు చేయలేదు..? మమ్మల్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు..? ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు అప్పటి సీఐ శంకరయ్య 164 స్టేట్మెంట్ ఇస్తానని చెప్పి ఎందుకు ఇవ్వలేదో దానికి కూడా సీఎంసమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **AMZATH BASHA SHAIK BEPARI, S/o Late Abdul Khader Shaik Bepari, R/o C-17-284 (NEW) 19/420 (OLD), S.F.S. Street, Kadapa YSR Kadapa District - 516001.**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election: **GENERAL ELECTION TO THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Name of Constituency: **126 - KADAPA ASSEMBLY CONSTITUENCY**

I AMZATH BASHA SHAIK BEPARI a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Hon'ble Judicial Magistrate of 1st Class Mydukur. YSR District AP	Crime No.418 of 2018 dated 08.08.2018	Charge sheet is not filed	U/Sec 341 IPC Punishment for wrongful restrain, U/sec 188 of IPC disobedience to orders duly promulgated by public servants, and U/sec 34 of IPC acts done by several persons in furtherance of common intention.

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

House of people 126 Kadapa Assembly constituency

Sd/- AMZATH BASHA SHAIK BEPARI
126 - KADAPA ASSEMBLY CONSTITUENCY

వైసీపీతోనే పేదల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర – మైలవరం : వైసీపీ తోనే రాష్ట్రములోని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్య పడుతుందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్ పర్సన్ బిడిగించల విజయలక్ష్మి ఎంపిపి చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి, చంద్రమౌళి, డా. ఆగస్టిన్ రాజ్ లు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధి లోని నార్జాంపల్లి గ్రామములో మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ జన హృదయనేత, పేద ప్రజలకు నవరత్నాలు అందించి పేదల పక్షపాతిగా నిలిచిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి మరోమారు ముఖ్యమంత్రి గా చేసుకొనేందుకు మీ అందరి ఆశీర్వాదం కావాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి ,జమ్మలమడుగు శాసనసభ్యులు గా పోటీచేయుచున్న డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,,ప్రముఖ డాక్టర్ అగస్టిన్ రాజు , మోహన్ రెడ్డి,జడ్పీటీసీ మహా లక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి, రామాంజనేయులు యాదవ్, చిన్న కోమ్మెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, వినయ్ కుమార్, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి గూటికి వైసీపీ జడ్పీటీసీ

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ముద్దనూరు మండల వైసీపీ పీకి చెందిన జడ్పీటీసీ సభ్యురాలు బడుగు ఉమాదేవి, ఆమె భర్త బడుగు సురేష్‌తో పాటు నరసింహుడు, రాజా, పామిడి శివ, వరప్రసాద్, ఓబయ్య, లక్ష్మీనరసింహుడు, నరసింహ, ఎరుకల గంగన్న, ఓబుల్‌రెడ్డి తదితర కుటుంబాలు మంగళ వారం కూటమి గూటికి చేరాయి. వీరికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.చదిపిరాళ్ల రాజేష్‌రెడ్డి కండువాలు కప్పి కూటమిలోకి సాదరంగా ఆహ్వానించారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డిని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. జడ్పీటీసీ ఉమాదేవి మాట్లాడుతూ ఆది, భూపేష్‌ల నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి కూటమిలో చేరినట్లు తెలిపారు.

బ్రహ్మంగారి సన్నిధిలో ప్రముఖులు

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్న కడప జిల్లా యోగివేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య చిత్తా సుధాకర్, విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణ అధికారి ఈశ్వర్ రెడ్డి బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి బ్రహ్మంగారి తీర్థ ప్రసాదాలను అందించి పూలమాలలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ జరిగింది జరగబోయే ది భక్తులకు కాలజ్ఞానం రూపంగా తెలిపిన మహానుభా వునికి దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యాసంస్థలు మంచిగా ఉన్నాయని ఇంటర్మీడియట్ పై చదువులు విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని జరగబోయే విద్యాసంస్థల నాటికి విద్యార్థులు చక్కగా చదివి మంచి ఫలితాలు సాధించి అటు జిల్లాకు రాష్ట్రానికి మంచిపేరు తేవాలని బ్రహ్మంగారి సన్నిధిలో కోరుకుంటున్నా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత మఠాధి పతులు కుమారులు దత్తాత్రేయ స్వామి, వీరబ్రహ్మేంద్ర జూనియల్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్, అధ్యాపకులు రామకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్ కంచుకోటను బద్దలు కొడతాం: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ కంచుకోటను బద్దలు కొడతామని పులివెందుల అసెంబ్లీ ఎన్డీఏ (టీడీపీ) అభ్యర్థి బిటెక్ రవి ధీమా వ్యక్తంచేశారు. బద్దలు కొట్టడమే కాకుండా టీడీపీ జెండా తు.చ తప్పకుండా ఎగురవేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. హిందుస్థాన్‌పార్టీ నాయకుడు వంగల గోవర్ధన్‌రెడ్డితో పాటు తొండూరు మండలం సైదాపురం వల్లెపు గంగాధర్ ఆధ్వర్యంలో కాటమయ్య, శివరపసాద్ రెడ్డి, కేశవరెడ్డి, వెంకటకల్యాణ్, జగదీష్, కత్తలూరు గణేష్, గంగాధర్ మరికింత మంది వైసీపీ నుంచి మంగళవారం టీడీపీలో చేరారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారందరినీ బిటెక్ రవి సాదరంగా పార్టీలోకి ఆహ్వా నించారు. టీడీపీలో వలసలు ఉధృతంకావడంతో వైఎస్ కంచుకోటకు గండిపడిందన్నారు. ఈ విషయం ప్రజలే చెబుతారన్నారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే టీడీపీ బలపడిందన్నారు. ముమ్ముందు క్రమక్రమం గా మరింత బలపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయ న్నారు. వలసలు చూస్తుంటే ఇప్పట్లో ఆడే పరిస్థితి కనిపించ లేదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విశేష సంఖ్యలో వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్నారన్నారు. ఇదంగా జగన్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే జరుగుతొందన్నారు. ఇటీవల జగన్ విడుదల చేసిన వైసీపీ మేనిఫెస్టోను ఎలాంటి లాభం చేకూర్చే విధంగా లేకపోవడంతో ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇక సామాజిక భద్రత పింఛన్ విషయంలో అవ్వాతాతలకు జగన్ పెద్ద షాక్ ఇచ్చారన్నారు. రూ. 3500లు పెంచిన ట్లు అధికార పార్టీ నాయకులు చెబుతున్నారన్నా రు. అది కూడా నెలకు రూ.3వేలు ఇస్తూనే 2028లో రూ.250లు, చివరి సంవత్సరంలో అంటే 2029లో మరో రూ.250లు పెంచుతామని సీఎం జగన్ ప్రకటించిన విషయాన్ని బిటెక్ రవి గుర్తుచేశారు. అదే టీడీపీ అధికారం లో సామాజిక భద్రత పింఛన్ రూ.4వేలకు పెంచుతారని, అది కూడా ఈ మూడు నెలలు అంటే జులై ఒకటో తేదీన రూ.4వేలతో పాటు అదనంగా మరో రూ.3వేలు అంటే తొలిసారి అవ్వాతాతలకు మొత్తం రూ.7వేలు అందిస్తారని తెలిపారు. ఇక ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని తెలిపారు. టీడీపీ మేనిఫెస్టో చూసిన తర్వాత అనేక మంది వైసీపీ నాయకులు టీడీపీలోకి వస్తున్నారని, వలసల వల్ల టీడీపీ బలం మరింత పెరుగుతుందని, వైసీపీ మాత్రం బలహీన పడిందని తెలిపారు. కార్యక్రమంలో ఉలిమెల్ల అవుకు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డిఏ మేనిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమానికి పెద్ద పీట

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్ డి ఏ మేనిఫెస్టో లో బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేశారని బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా కన్వీనర్ చెప్పలి జనార్ధన్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతి, ఒంటిమిట్ట చారిత్రక కట్టడాల పునరుద్ధరణ కు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో వేద విద్య నిరుద్యోగులకు 3 వేల భృతి చెప్పడం బ్రాహ్మణులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమానికి అభివృద్ధికి దేవాలయాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ క్రెడిట్ సొసైటీ బలోపేతానికి కృషి అని అన్నారు.ఆలయ ట్రస్ట్ బోర్డుల్లో బ్రాహ్మణులకు చోటు కల్పన అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో దేవాలయ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తానడం హర్షించదగ్గ విషయం అన్నారు. అర్చకులకు కనీస వేతనం 15 వేలకు పెంపు పూజారుల లో సంతోషాన్ని కలుగజేసింది అన్నారు. గత ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు చేసిన వారికి ఎటువంటి శిక్ష లేకపోవడంతో దేవాలయాలపై దాడులు చేసిన వారికీ శిక్ష పడేలా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయం అన్నారు. పౌరోహితులను, వంటబ్రాహ్మణులకు కుల వృత్తిగా గుర్తింపు ఇలా అనేక అంశాలలో బ్రాహ్మణు లకు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషదగ్గ విషయమని తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్



విశాలాంధ్ర-రామాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృ ద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయి తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డిలు అన్నారు. మండలం లోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీలోని కొత్తపల్లి. హరిజనవాడ .శివ శంకరాపురం. గువ్వలచెరువు. గ్రామాల్లో మంగళ వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి శివ శంకర పురం.హరిజన వాడ గువ్వల చెరువు గ్రామాల్లో మహిళలు ప్రజలు వారికి పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గువ్వల చెరువు బస్టాండ్ లో వారు రోడ్డు షోలో జరిగిన కార్యక్ర మానికి జనంతో కిక్కిరిసిన పురవీధులు స్వచ్ఛందంగా అభిమానంతో వేలాదిమందిగా పాల్గొన్న కార్యకర్తలకు అభి మానులకు ప్రజలకు అభి నందనలు తెలియజేశారు. వారికి ప్రతి ఇంటింటా మంగళహారతులతో ఆత్మీయ స్వాగతం పలికిన మహిళలు పూలదండలతో ఘన స్వాగతం పలికా రు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు. రాజంపేట బిజెపి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి. కమలం గుర్తుపై ఓటువేసి రాజంపేట ఎంపీ అభ్యర్థిని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. గడికోట ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ మా కుటుంబాన్ని ఆదరించి నట్టే యువ కుల ఉత్సాహవంతుడైన మండి పల్లె రాంప్రసాద్ రెడ్డినీ కూడా ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటు వేసే మెజార్టీతో గెలిపించవలసిందిగా వారు కోరారు.

40 కుటుంబాలు టీడీపీలో చేరిక : రామపురం మండలంలో మంగళవారం నిర్వహిం చిన టిడిపి ఇంటింటి ప్రచారంలో భాగంగా కొత్తపల్లి శివ శంకరాపురం గువ్వల చెరువు కొత్త రోడ్డు నారాయణపురం 40 కుటుంబాలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. చేరిన వారిలో రేఖాం బ్రదర్స్ నాగరాజ ఎంపీటీసీ చిన్నక్క భర్త ఎర్ర నాగి ఓబులేసు. ఏనుగుల బాబులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి రేఖము బ్రదర్స్ చంద్రమౌళి చిట్టి రెడ్డయ్య ఏనుగుల సుధాకర్ ఈశ్వరయ్య వెంకటేశు. సుభాహన్. అజాం. ధర్మయ్య. ఎస్ అంజనా రెడ్డి. సిలికాం పల్లి శివా రెడ్డి. రామచంద్రారెడ్డి సురం శివారెడ్డి గోవింద రెడ్డి రెడ్డి కుమార్ రెడ్డి. దాసప్ప. రాజా నాయక్ .మాజీ సర్పంచ్ సీతారాం నాయక్. హరి ప్రసాద్. బి సుబ్బయ్య. కదిరప్ప నాయుడు. తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 8 మంది డీబార్

వైవీయూ వీసీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర–కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం వైవియూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డితో కలిసి బ్రహ్మంగారి మఠం, పుల్లారెడ్డిపేట డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. కాపీలు రాస్తున్న నలుగురు విద్యార్థులను డిబార్ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కచ్చితంగా కల్పించాలన్నారు. పరీక్షల్లో లోటుపాట్లకు తావిస్తే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా అబ్జర్వర్లు హైపవర్ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారు. మంగళ వారం జరిగిన డిగ్రీ పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా 8 మంది విద్యార్థులు డిబార్ అయ్యారని కంట్రోలర్ ఆఫ్ ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర్ రెడ్డి చెప్పారు.

కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల భవిష్యత్‌కు పునాది

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మంగళవారం నాడు తెలుగుదేశం, జనసేన పార్టీలు, బిజెపి సలహాలతో విడుదల చేసిన మేనిఫెస్టో పేద, మధ్య తరగతి కుటుంబాలకు బంగారు భవిష్యత్తుకు పునాదులా ఉన్నాయని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ పేర్కొన్నారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉమ్మడి(టీడీపీ, జనసేన) పార్టీ మేనిఫెస్టో బీసీలకు బిసి ప్రత్యేక రక్షణ చట్టం కల్పించడంతో పాటు వారి అభివృద్ధికి బిసి సబ్‌ప్లాన్ కింద నిధులు కేటాయించడం వారి అభివృద్ధికి సోపానం అన్నారు. మహిళా ఉద్యోగులకు హాస్టల్ వసతి, ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ.1500, దీపం పథకం కింది సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనంతో పాటు ఉచితంగా బస్ ప్రయాణం వంటి పథకాలు మహిళలను మహారాణులు చేసేవిధంగా ఉన్నాయన్నారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి, పాడి పరిశ్రమలకు ప్రత్యేక రుణాలు సాయం, వృద్ధుల దివ్యాంగుల పెన్షన్లను పెంచడం వారికి చేయూత ఇచ్చినట్లు ఉందన్నారు. ఉద్యోగులకు ఐఆర్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించడం వంటితో పాటు పేదలకు ఇళ్ల పట్టాలు కేటాయించడం చూస్తుంటే అన్ని వర్గాలకు న్యాయం చేసినట్లు ఉందన్నారు.